## క్లుప్తంగా

### సమ్మెను విజయవంతం చేయాలి



కార్మికులతో సీఐటీయూ ప్రతినిధులు

రామగుండం: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16వ తేదీన కేంద్ర కమిటీ పిలుపు మేరకు చేపడుతున్న సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం అంతర్గాం మండల పరిధిలోని పొట్యాల గ్రామ భవన నిర్మాణ కార్మికులతో సమావేశమయ్యారు. సీఐటీయూ ప్రతినిధులు తుంగపిండి మల్లేశ్, తూడూరి శ్రీనివాస్‌గౌడ్, గుండు కనకయ్య, కండె శ్రీనివాస్ ఉన్నారు.

### జాతరలో సౌకర్యాల కల్పన

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో 21 నుంచి 24 వరకు నిర్వహించే సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. బుధవారం జాతర ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, సౌకర్యాల కల్పనతోపాటు రహదారిని శుభ్రం చేశారు. చిలకలగుట్టకు వెళ్లే దారిని శుభ్రం చేసి, చెట్లకొమ్మలను తొలగించారు. జాతర కమిటీ సభ్యులు జంగిలి లచ్చయ్య, ధర్మ మల్లయ్య, తొంటి బీరయ్య, తీగుల్ల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణ, రాజేశం, వెంకటి పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన బియ్యం పరిశీలన



పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని మల్యాలపల్లి హైస్కూల్‌లో బుధవారం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కొంతకాలంగా అన్నంలో పురుగులు వస్తున్న విషయం కార్పొరేటర్‌కు తెలియడంతో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా బియ్యం పరిశీలించగా అందులో పురుగులను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై ఏజెన్సీ నిర్వాహకులు సమాధానమిస్తూ అధికారులు నాసిరకం బియ్యం పంపించారని, ఇక్కడికి వచ్చే సరికే అందులో పురుగులున్నప్పటికీ తాము ప్రతీరోజు బియ్యంలో పురుగులను తొలగిస్తున్నా రోజురోజుకూ పురుగులు పెరుగుతున్నాయని తెలిపారు. తహసీల్దార్ గెరివెనా కుమారస్వామికి కార్పొరేటర్ విషయం తెలియజేయగా స్కూల్‌లో ఉన్న 5క్వింటాళ్ల బియ్యం మార్పిడి చేయాలని కిందిస్థాయి సిబ్బందికి ఆదేశించారు.

### బీఎస్పీకి తోట వెంకటేశ్ రాజీనామా

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర అధ్యక్షుడికి పంపినట్లు ఆయన బుధవారం తెలిపారు. తనతోపాటు పట్టణ అధ్యక్షుడు తోట మధు ఉన్నారని చెప్పారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి బీఎస్పీలో సరైన గుర్తింపు లభించడం లేదన్నారు. బీసీ బిడ్డను ఎమ్మెల్యే చేయాలని పార్టీ కోసం ఎంతో కష్టపడినప్పటికీ పార్టీలో సముచితమైన స్థానం కల్పించడం లేదన్నారు. ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### మంథని సీఐగా రాజుగౌడ్



సీఐకి స్వాగతం పలుకుతున్న ఎస్సైలు

మంథని: మంథని నూతన సీఐగా రాజుగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సతీశ్ ఇటీవల ఆసిఫాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

### ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

మంథని: ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశమయ్యారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లో ఇంటర్‌లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భరత్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీధర్‌రావు, రావుల తిరుమల్, నగేష్, ఎల్ఆర్‌కే రెడ్డి, శ్రీదేవి, మానస ఉన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్



పెద్దపల్లిరూరల్: సమావేశమైన అధికారులు



కాల్వశ్రీరాంపూర్: గంగారంలో..





రామగిరి: కల్వచర్లలో ర్యాలీ

పెద్దపల్లిరూరల్: గ్రామాల్లో పారిశుధ్యం పనులు మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని ప్రత్యేకాధికారులు తెలిపారు. బుధవారం నుంచి పారిశుధ్యంపై స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రనిధులతో సమావేశమై పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని చీకురాయిలో జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, సర్పంచ్ త్రివేణి, ప్రత్యేకాధికారి సుదర్శన్ పరిశీలించారు. పెద్దకల్వలలో తహసీల్దార్ రామ్మోహన్, సబ్బితంలో డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి, తుర్కలమద్దికుంటలో ఎంపీడీవో రాజు పరిశీలించారు.

రామగుండం: అంతర్గాం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నుంచి ప్రారంభమైన శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో యాదగిరి, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, ఎంపీటీసీలు, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, డీఎల్‌పీయూ వేణుగోపాల్, ఎంపీవో మోతె సమ్మిరెడ్డి, ప్రత్యేకాధికారులు ఉన్నారు.

రామగిరి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ ఆరెల్లి దేవక్క అన్నారు. బుధవారం కల్వచర్ల, పన్నూర్, రత్నాపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఎంపీడీవో ఇనుముల రమేశ్, ఎంపీవో కాటం భాస్కర్, ఎంపీటీసీ కొట్టె సందీప్, చిందం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో స్పెషలాఫీసర్లు గ్రామసభలు నిర్వహించారు. తడి, పొడి చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతలు పరిశీలించారు. తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో గోవర్ధన్, కార్యదర్శులు, స్పెషలాఫీసర్లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



గోదావరిఖని: హెల్మెట్ అందిస్తున్న సీఐ రవి



జ్యోతినగర్: ప్రతిజ్ఞ చేస్తున్న డ్రైవర్లు



పాలకుర్తి: డ్రైవర్‌కు పుష్పం ఇస్తున్న అధికారులు

పాలకుర్తి: రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డుభద్రత నియమాలు పాటించాలని పెద్దపల్లి ఆర్డీవో ఆఫీస్ సిద్దిఖ్ కోరారు. జాతీయ రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా బసంత్‌నగర్ సమీపంలోని కన్నాల టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. రహదారి భద్రతకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి వాహనదారులకు పుష్పాలతో పాటు భద్రతా కంకణాలు అందజేశారు. ఎంవీఐలు అల్లె శ్రీనివాస్, భీంసింగ్, ఏఎంవీఐలు మధు, ఫరూఖ్, హెచ్‌కేఆర్ అధికారులు రామకృష్ణ, కన్నబాబు, రాము, రాజు పాల్గొన్నారు.

**హెల్మెట్ విధిగా ధరించాలి**

గోదావరిఖని: ద్విచక్ర వాహనదారులు రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రామగుండం ట్రాఫిక్ సీఐ రవి పేర్కొన్నారు. రోడ్డుభద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యానికి సీఐ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సై ఉదయ్‌కిరణ్, ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు ప్రదీప్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

**డ్రైవర్లు యూనిఫాం ధరించాలి**

జ్యోతినగర్: డ్రైవర్లు విధి నిర్వహణలో యూనిఫాం ధరించాలని ఎన్టీపీసీ ఎస్సై బి.జీవన్ సూచించారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో జాతీయ రోడ్డుభద్రతా మాసో త్సవాల సందర్భంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై ఎంవీఐ భీమ్‌సింగ్ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. అంతర్గాం ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ ఉదయ్ కిరణ్ సీపీఆర్ చేసే విధానం ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. సేఫ్టీ నియమాలను ముద్రించిన బాండ్లను పంపిణీ చేశారు. డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై చక్రపాణి, డాక్టర్ ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం



ట్రైసైకిళ్లు అందిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లిలో బుధవారం దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు తమ అవసరాల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సులువుగా ఉండాలనే ఆలోచనతోనే ట్రైసైకిళ్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**అంగన్‌వాడీ టీచర్లకు పదోన్నతి..**

పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను బుధవారం ఎమ్మెల్యే అందించారు. రాబోయే రోజుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమశాఖ అధికారి రవూఫ్‌ఖాన్, సీడీపీవో కవితతో పాటు జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, నాయకులు మల్లయ్య, ప్రకాశ్‌రావు, ఉప్పురాజు, సంపత్, సుభాష్, శ్రీమాన్, సురేశ్, రాజేందర్, మహేందర్ ఉన్నారు.

**వేసవిలో తాగునీటికి ఇబ్బందులు ఉండొద్దు**

పెద్దపల్లిరూరల్: రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయరమణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టనంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశమై పలు సూచనలు చేశారు. ఇంటింటికీ తాగునీరు అలందించేందుకు మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు, నీటిసరఫరా గురించి ఆరా తీశారు. పట్టణంలో పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి శాశ్వత మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. అధికారులు శ్రీనివాసరావు, కమిషనర్ వెంకటేశ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సమ్మక్క జాతర ప్రశాంతంగా జరుపుకోవాలి



పరిసరాలను పరిశీలిస్తున్న సీఐ జగదీశ్

ఓదెల: సమ్మక్క–సారలమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సుల్తానాబాద్ సీఐ జగదీశ్ సూచించారు. మండలంలోని కొలనూర్ సమ్మక్క–సారలమ్మ గద్దెల పరిసరాలను బుధవారం ఆయన సందర్శించారు. జాతర వివరాలను ప్రజాప్రతినిధులు, పాలకవర్గసభ్యులను అడిగి తెలుసుకున్నారు. జాతరలో పార్కింగ్ స్థలాలు, వసతి సౌకర్యాలు, మంచినీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాట్లపై సమీక్షించారు. వలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రైల్వేస్టేషన్ నుంచి జాతర వరకు రహదారి మరమ్మతు చేయాలన్నారు. పొత్కపల్లి ఎస్సై నూతి శ్రీధర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు ఢిల్లీ శంకర్, మాటూరి వెంకటస్వామి, పాలకవర్గసభ్యులు సామ రాజేందర్ ఉన్నారు.

**గుందారంలో..**

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామంలో 22 నుంచి జరిగే సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లను బుధవారం డీఎల్‌పీవో రాంబాబు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని జాతర కమిటీ సభ్యులు సూచించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఎంపీడీవో విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సుదాటి కోటేశ్వర్‌రావు కార్యదర్శులు ఉన్నారు.

**జాతర పనుల పరిశీలన**

రామగుండం: గోలివాడ గోదావరినది ఒడ్డున శ్రీసమ్మక్క, సారలమ్మ జాతర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సోదరుడు అయోధ్యసింగ్ ఠాకూర్ బుధవారం పరిశీలించారు. జాతర కమిటీ చైర్మన్ పెంద్రు హన్మాన్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు ఆవుల గోపాల్‌యాదవ్, రాపోలు మాధవరావు, గజెల్లి శంకర్, గజ్జెల నాగరాజు ఉన్నారు.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంపై నిరసన



అదనపు కలెక్టర్‌కు విన్నవిస్తున్న కార్పొరేటర్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ బుధవారం డివిజన్ ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ఎదుట బైఠాయించి ధర్నా చేశాడు. టెండరు పొందిన కాంట్రాక్టర్ ఏడాదిగా అభివృద్ధి పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తుంటే, అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ స్పందించి, నిరసన తెలుపుతున్న కార్పొరేటర్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ 42వ డివిజన్‌లో ఏడాది క్రితం రూ.45లక్షల పట్టణ ప్రగతి నిధులతో సీసీ రోడ్డుతోపాటు ఆరునెలల క్రితం మరో రూ.15లక్షలతో సీసీరోడ్డు పనులకు టెండరు దక్కించుకున్నాడని, కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆరోపించారు. స్పందించిన అదనపు కలెక్టర్, సదరు కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ చేయాలని, పనులు చేయకుంటే టెండర్ రీకాల్ చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, ఎస్ఈ చిన్నారావును ఆదేశించారు. డివిజన్‌వాసులు మొలుగూరి శంకరయ్య, సందానందం, మేరుగు గట్టయ్య, మొగిళి మల్లేశ్, స్వామి, సోమిని రాజయ్య, ఉపేందర్, గంగయ్య, జక్కుల శ్రీనివాస్, ఓంకార్, గాజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

కోల్‌సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. రోడ్డును ఆక్రమించుకొని కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తే విధంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

### జాతీయస్థాయి పోటీలకు ఎంపిక





అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్: పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థి పొరువల్లి విశ్వనాథ్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఢిల్లీలో 9 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో విశ్వనాథ్ పాల్గొంటారని విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

### రామగుండం ట్రాఫిక్ సీఐగా రవి



పుష్పగుచ్ఛం ఇస్తున్న అధికారి

గోదావరిఖని: రామగుండం ట్రాఫిక్ సీఐగా వి.రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని కోరారు.

### మాజీ ఎమ్మెల్యే మరణం తీరని లోటు

సుల్తానాబాద్: అందరికీ పెద్దదిక్కుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆకస్మిక మరణం తీరని లోటని మాజీ ఎంపీపీ ఐల రమేశ్ అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళి తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్, సామల రాజేంద్రప్రసాద్, ఎలిగేటి రమేశ్, బాలసాని శ్రీనివాస్, ప్రవీణ్, పూర్ణచందర్, రాజేంద్రప్రసాద్, మల్లేశం, ఎనగందుల ఎల్లయ్య, శ్రీనివాస్, స్వామి, అనిల్, రాజు, వెంకన్న మహేందర్, రమేశ్ శ్రీనివాస్, జాన్వి శ్రీనివాస్, వెంకటేశ్, ప్రభాకర్, వేణు, సతీశ్, పిట్టల సంపత్, స్వామి పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**ఉద్యమ నేతను విమర్శిస్తే రాజకీయ మనుగడ ఉండదు**

సుల్తానాబాద్: రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమించిన నేత చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను విమర్శిస్తే కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్‌లో మనుగడ ఉండదని మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం కోసం పనిచేసిన నాయకులను విమర్శించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికైనా ఉద్యమ నాయకులను విమర్శించడం మాని రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగించాలన్నారు.

**జాకబ్ వర్ధంతి**

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో ఐపీటీపీ ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకుడు జాకబ్ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏఐటీయూసీ నాయకులు ఎల్.ప్రకాష్, రాజరత్నం, జీగురు రవీందర్, అన్నారావు, బుర్ర తిరుపతి పాల్గొన్నారు

**బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం**

జూలపల్లి: సీఎం రేవంత్ రెడ్డిని పరుష పదజాలంతో దూషించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని బస్టాండు వద్ద దహనం చేశారు.

**క్యాలెండర్ ఆవిష్కరణ**

ధర్మారం: పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం టీజీయూఎస్ జిల్లా శాఖ క్యాలెండర్‌ను అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ ఆవిష్కరించారు.

**యువత మత్తుకు దూరంగా ఉండాలి**

జూలపల్లి: యువత డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు సూచించారు. మండలంలోని పెద్దాపూర్‌లో బృందం సభ్యులు అవగాహన కల్పించారు.

**బాల్క సుమన్‌పై ఠాణాలో ఫిర్యాదు**

పెద్దపల్లిరూరల్: సీఎం రేవంత్‌రెడ్డిని దూషించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ బుధవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్‌తోపాటు పలువురు నేతలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**గ్రామసభలు**

ఓదెల: మండలంలో ఊరూరా పారిశుధ్య గ్రామసభలు జరిగాయి. బుధవారం గోపరపల్లె, కొలనూర్, గుండ్లపల్లె, పొత్కపల్లి, శానగొండ, గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తచెదారం తొలగించారు. ఎంపీడీవో జి.సత్తయ్య, స్పెషల్ అధికారులు మౌనిక, స్రవంతి, ఎంపీటీసీ గోపు లావణ్య, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

**బదిలీపై వెళ్తున్న ప్రొఫెసర్‌కు సన్మానం**

రామగిరి: సెంటినరీకాలనీ మంథని జేఎన్టీయూ కళాశాలలో సివిల్ విభాగం అధిపతిగా విధులు నిర్వహించి సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ కళాశాలకు బదిలీపై వెళ్తున్న ఎస్.శ్రీనివాసులును బుధవారం సన్మానించారు.

**హరిపురంలో కళాకారుల ప్రదర్శన**

ముత్తారం: మండలంలోని హరిపురంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

**ఎన్నికల భత్యం ఇప్పించాలి**

జ్యోతినగర్: అసెంబ్లీ ఎన్నికల సిబ్బంది తరలింపు వాహనాల డ్రైవర్లకు రెండు రోజుల భత్యం ఇప్పించాలని ఎంవీఐ భీమ్‌సింగ్‌కు డ్రైవర్లు వినతిపత్రం అందించారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని ఎంవీఐ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల అధికారులను, సామగ్రిని, సిబ్బందిని వాహనాల ద్వారా పోలింగ్ బూత్‌లకు చేరవేసిన డ్రైవర్లకు రెండురోజుల భత్యం చెల్లించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

**రెగ్యులర్ చేసి పేస్కేల్ వర్తింపజేయాలి**

పెద్దపల్లిరూరల్: పల్లె ప్రాంతాల్లో పాడిపశువులకు వైద్యసేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న గోపాలమిత్రల ఉద్యోగాలను రెగ్యులర్ చేసి పేస్కేల్ వర్తింపజేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని గోపాలమిత్రులు ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. పెద్దపల్లిలో బుధవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు.

**ప్రత్యేకాధికారికి సన్మానం**

రామగిరి: మండలంలోని పన్నూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ఇనుముల రమేశ్‌ను బుధవారం ఎంపీటీసీ చిందం మహేశ్, మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు.

# గంగోత్రి టు రామేశ్వరం సాష్టాంగ నమస్కారం యాత్ర



యాత్ర చేస్తున్న రాజ్‌గిరి మహారాజ్

గోదావరిఖనిటౌన్: లోక కల్యాణార్థం, ధర్మరక్షణ కోసం రాజ్‌గిరి మహారాజ్ గంగోత్రి నుంచి రామేశ్వరం వరకు సాష్టాంగ నమస్కారం చేసుకుంటూ యాత్ర చేస్తున్నారు. 10 నెలల క్రితం ప్రారంభమై దాదాపు 2300 కిలోమీటర్లు యాత్ర చేస్తూ బుధవారం గోదావరిఖని గోదావరి బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. స్థానిక గోరక్షక్ ప్రముఖ్ డాక్టర్ బండ రాజేశం, వీహెచ్‌పీ నాయకులు ఎడ్ల నాగరాజు వారికి స్వాగతం పలికి గంగానగర్‌లోని హనుమాన్ టెంపుల్‌లో బస ఏర్పాటు చేశారు. పుల్ల లక్ష్మీనారాయణ, లింగారెడ్డి, కనుకయ్య, దాడి లక్ష్మయ్య, రాజమల్లు పాల్గొన్నారు.

### త్యాగశీలి రమాబాయి అంబేడ్కర్

గోదావరిఖనిటౌన్: బీఆర్ అంబేడ్కర్ సతీమణి మాత రమాబాయి అంబేడ్కర్ త్యాగ శీలి అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జరిగిన రమాబాయి జయంతి కార్యక్రమంలో ఆయన నివాళి అర్పించారు. బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అనిల్‌కుమార్, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, జిల్లా అధ్యక్షుడు సదయ్య, జాతీయ కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీశ్, రాష్ట్ర కార్యదర్శులు లింగయ్య, రాజేశం, చంద్రమౌళి, మహేందర్, స్వామి, అశోక్, శశిభూషణ్, రంగయ్య, రవీందర్, రాజనర్సు, నారాయణ, రవికుమార్, మహేందర్, శంకర్ పాల్గొన్నారు.

**డ్రైనేజీ పనులు ప్రారంభం**

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో బుధవారం రూ.4లక్షల నిధులతో సీసీ డ్రైనేజీ పనులను ఎంపీటీసీ కొలిపాక శరణ్య ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రతినిధి కొలిపాక మధుకర్‌రెడ్డి, కార్యదర్శి రమ్య, కోల మధు, లైొట్టి లావణ్య, స్వరూప, శారద ఉన్నారు.

### పకడ్బందీగా సమ్మక్క జాతర ఏర్పాట్లు

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు అధికారులు గోదావరి తీరంలోని సమ్మక్క–సారలక్క జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేశ్, మహంకాళిస్వామి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు తిప్పారపు శ్రీనివాస్, నాయిని ఓదెలు, సింహాచలం, యాకూబ్, రజిత, రవి, మధు ఉన్నారు.

### అన్ని కులాలకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

మంథని: పదకొండు ఫెడరేషన్ కులాలతో పాటు అన్ని బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని బీసీ ఫెడరేషన్ కులాల సమితి మంథని నియోజకవర్గ కన్వీనర్ కావేటి సమ్మయ్య అన్నారు. బుధవారం 11 బీసీ ఫెడరేషన్ సమితి ఆధ్వర్యంలో మంథనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పీఏ ఆకుల చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే సీఎం క్యాంపు కార్యాలయానికి పోస్ట్ ద్వారా లేఖ పంపించినట్లు వారు తెలిపారు. నాయకులు గుంటుపల్లి సమ్మయ్య, గోటికార్ కిషన్, మంథని సురేశ్, పోతరాజు సమ్మయ్య, బోయిని నారాయణ ఉన్నారు.

### జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ ఎంఆర్‌సీ భవన్‌లో బుధవారం నిర్వహించిన పలు పోటీల్లో కాల్వశ్రీరాంపూర్ నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండలంలోని కేజీబీవీ స్కూల్‌కు చెందిన స్టెల్లా (పెయింటింగ్), మంగపేటకు చెందిన ఎస్.వైష్ణవి (కవిత్వం), మడిపెల్లికి చెందిన వి.వైష్ణవి (సింగింగ్), పెగడపల్లికి చెందిన పిజ.రశ్మిత ఉపన్యాస పోటీల్లో ప్రతిభ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.